సంపుటి :02 సంచిక :83 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

సోమవారం 12, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 27

గరిష్టం : 39

## నగరంలో 4.25 గంటలు

- అందగత్తెల పర్యటన షెడ్యూల్ విడుదల
- 14న వరంగల్ కు విదేశీ సుందరీమణుల రాక
- వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శన
- వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు
- వేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, సీపీ
- ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షో బోట్, వివిధ శాఖల అధికారులకు సూచనలు

05



# ఎవరిని వరించెనో!

- టీపీసీసీ, డీసీసీల్లో మార్పులు, కూర్పులకు శ్రీకారం
- రెండు మూడురోజుల్లో టీపీసీసీ కార్యవర్గం ప్రకటన




- ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో పలువురు
- రెడ్డి సామాజికవర్గం నుంచి పరిశీలనలో నాయిని పేరు
- ఎస్టీల నుంచి బరిలో ఎంపీ బలరాంనాయక్, బెల్లయ్య
- ఉపాధ్యక్షుడిగా దొమ్మటి నియామకానికి అవకాశం
- డీసీసీ పదవులు దక్కించుకునేందుకూ గట్టి పోటీ

02

తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ (టీ పీసీసీ) ప్రక్షాళనకు అధిష్ఠానం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వరకు మార్పులు, కూర్పులకు శ్రీకారం చుట్టింది. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తున్నది. 2017 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారికే సంస్థాగత పదవులు అప్పగించాలనే నిర్ణయానికి వచ్చింది. అందుకు మూడు దశల్లో ప్రణాళికలు అమలు చేసేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ స్థానాల పరిధిలో జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నూతన కమిటీలు ఏర్పడనున్నాయి. ఈ నెలాఖరులోపు ప్రక్రియ పూర్తి కానున్నది. అలాగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఆశావహులు రేసులో ఉన్నారు. అదృష్టం ఎవరిని వరిస్తుందోననే ఉత్కంఠ చోటు చేసుకుంది. రెండు మూడు రోజుల్లో సస్పెన్స్‌కు తెరపడనున్నది.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి





# వదిన స్థానంలో మరదలు!

- రేషన్ దుకాణం డీలర్ మార్పులో నిబంధనలకు నీళ్లు
- కొనసాగుతున్న డీలర్ స్థానంలో మరొకరి నియామకం
- హనుమకొండ జిల్లాలో చర్చనీయమైన అనూహ్య మార్పు
- విస్మయపరిచిన కొందరు రెవెన్యూ అధికారుల తీరు

03

వివిధ జిల్లాల్లో పలు రేషన్ షాపుల డీలర్లు మృతి చెందారు. వీరి స్థానంలో కొత్త డీలర్ల నియామకం జరగటం లేదు. చివరకు తమకు తమకు అవకాశం కల్పించాలని కోరుతూ చని పోయిన డీలర్ల వారసులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఏళ్ల నుంచి ఇలాంటి వినతులు పేరుకు పోతున్నాయి. సంబంధిత రెవెన్యూ అధికారులు పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదు. ఖాళీగా ఉన్న డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వటం, భర్తీ చేయటం గాని జరగడం లేదు. ఇతర డీలర్లకు ఇంఛార్జి బాధ్యతలు అప్పగించి రేషన్ దుకాణాలు నిర్వహిస్తుండటం ద్వారా వ్యవస్థను నెట్టుకొస్తున్నారు. అయితే హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలంలో జరిగిన ఓ ఘటన విస్మయ పరుస్తుంది. ఇక్కడ ఒక రేషన్ డీలర్ స్థానంలో అనూహ్యంగా మరో డీలర్ నియామకం జరిగింది. కొనసాగుతున్న డీలర్ స్థానంలో మరొకరిని నియమించి రెవెన్యూ అధికారులు కొందరు ప్రభుత్వ నిబంధనలకు నీళ్లొదిలారు.

– అక్షర దర్బార్, హనుమకొండ



# మావోయిస్టుల కదలికలపై నిఘా

03

- వెంకటాపురం-భద్రాచలం మార్గంలో ఫుల్ చెకింగ్
- వాజేడు మండలంలో కొందరు మావోల అరెస్ట్



## లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాలకు సిద్ధం కావాలి

### సీఐటీయూ మండల కన్వీనర్ జన్ను రమేష్



అక్షరదర్బార్,చెన్నారావుపేట: నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై చేసే పోరాటానికి సిద్ధం కావాలని సీఐటీయూ చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో పోరాడి కాపాడుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అబ్బా దాసి అశోక్ దూడయ్య , రాజు, రవి తిరుపతి, సాయి చందు , ఎండీ పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు

## జగ్గారెడ్డి వ్యాక్యలు అర్థరహితం

### బీజేవైఎం నేత లాడే శివ



అక్షర దర్బార్, పరకాల : బీజేపీ నేత, ఎంపీ ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు అర్థరహితమని బీజేవైఎం కార్యదర్శి లాడే శివ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు ఉంటే వాటిని రాజకీయ వేదికలపై చర్చించాల్సిందేనని, వ్యక్తిగత విమర్శలు చేయడం చాలా సబబు కాదని పేర్కొన్నారు. ఈటల రాజేందర్ రాష్ట్ర రాజకీయాల్లో గౌరవనీయ నాయకుడని, ఆయనపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నేతల సంస్కార రాహిత్యాన్ని సూచిస్తోందని లాడే శివ విమర్శించారు. ప్రజల్ని మభ్యపెట్టేలా చిల్లర వ్యాఖ్యలతో బయటకు రావడం బదులు, రాష్ట్రానికి ఏం చేశారో అనే దానిపై జవాబు చెప్పాలని జగ్గారెడ్డిని ప్రశ్నించారు.



# ఎవరిని వరించెనో!



**తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ (టీ పీసీసీ) ప్రక్షాళనకు అధిష్ఠానం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వరకు మార్పులు, కూర్పులకు శ్రీకారం చుట్టింది. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తున్నది. 2017 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారికే సంస్థాగత పదవులు అప్పగించాలనే నిర్ణయానికి వచ్చింది. అందుకు మూడు దశల్లో ప్రణాళికలు అమలు చేసేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ స్థానాల పరిధిలో జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నూతన కమిటీలు ఏర్పడనున్నాయి. ఈ నెలాఖరులోపు ప్రక్రియ పూర్తి కానున్నది. అలాగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఆశావహులు రేసులో ఉన్నారు. అదృష్టం ఎవరిని వరిస్తుందోననే ఉత్కంఠ చోటు చేసుకుంది. రెండు మూడు రోజుల్లో సస్పెన్సుకు తెరపడనున్నది.**

- **టీపీసీసీ, డీసీసీల్లో మార్పులు, కూర్పులకు శ్రీకారం**
- **రెండు మూడురోజుల్లో టీపీసీసీ కార్యవర్గం ప్రకటన**
- **ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో పలువురు**
- **రెడ్డి సామాజికవర్గం నుంచి పరిశీలనలో నాయిని పేరు**
- **ఎస్టీల నుంచి బరిలో ఎంపీ బలరాంనాయక్, బెల్లయ్య**
- **ఉపాధ్యక్షుడిగా దొమ్మటి నియామకానికి అవకాశం**
- **డీసీసీ పదవులు దక్కించుకునేందుకూ గట్టి పోటీ**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి: టీపీసీసీ పరిధిలో పదవుల కోసం ఆ పార్టీ నేతలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అధిష్ఠానం ఎప్పుడెప్పుడు పదవులు కట్టబెడుతుందా..? అనే ఉత్కంఠకు రెండు మూడు రోజుల్లో తెరపడనున్నది. అదిష్ఠానం కొత్తగా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులను ప్రకటించనున్నది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి రేసులో రెడ్డి సామాజిక వర్గం నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి, రోహిన్ రెడ్డితో పాటు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రేసులో ఉన్నారు. ఎస్టీ సామాజిక వర్గం నుంచి మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్ రేసులో ఉన్నారు. వీరిద్దరూ మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారే కావటం విశేషం. అలాగే వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి కాంగ్రెస్ నేత దొమ్మటి సాంబయ్య టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లేదంటే ఈయనకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి(డీసీసీ) పదవి కట్టబెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. రెండు మూడు రోజుల్లో అధిష్ఠానం టీపీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది. ఇప్పటికే అధిష్ఠానం రాష్ట్ర నలుమూలల నుంచి, కోర్ కమిటీ అభిప్రాయాలను తీసుకుంది.

**- డీసీసీ పదవులకూ గట్టి పోటీ..**

జిల్లాల పరిధిలో కాంగ్రెస్ అధ్యక్ష పదవి(డీసీసీ)ని దక్కించుకునేందుకు ఆశావహులు పావులు కదుపుతున్నారు. ఒక్కసారి డీసీసీ పదవి దక్కించుకుంటే ఇక జిల్లాస్థాయిలో పార్టీ పరంగా అధిష్ఠానం ఆమోదంతో ఏ నిర్ణయమైనా తీసుకోవచ్చు. అంతేకాదు.. అసెంబ్లీ స్థానాల్లో పార్టీ టికెట్లు కేటాయించేటప్పుడు డీసీసీ అధ్యక్షుడు కీలకంగా వ్యవహరిస్తాడు. ఈ విషయాన్ని ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో పింగిలి వెంకటరాంనరసింహారెడ్డి, బట్టి శ్రీనివాస్, దొమ్మటి సాంబయ్య, నమిండ్ల శ్రీనివాస్, కట్ల శ్రీనివాసరావు తదితరుల పేర్లు వినపడుతున్నాయి. భూపాలపల్లి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి రేసులో అయిత ప్రకాశ్ రెడ్డి, గాజర్ల అశోక్, చల్లూరి మధు తదితరుల పేర్లు ఉన్నట్లు తెలిసింది.

**- సామాజిక వర్గాల వారీగా ప్రాధాన్యం..**

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన ఇటీవల హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. సమావేశానికి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, విష్ణునాథ్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి హాజరై కీలక అంశాలపై చర్చించారు. పార్టీ పరంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు దశల్లో సమావేశాలు, దరఖాస్తులు స్వీకరణకు ప్రణాళికలు అమలు చేయనున్నారు. కాంగ్రెస్ లో రాష్ట్రవ్యాప్తంగా మహిళ ప్రాతినిధ్యం పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి కూడా ప్రాధాన్యం ఉంటుందని తెలుస్తున్నది.

**- రంగంలోకి జిల్లాల వారీగా పరిశీలకులు..**

**నూతన కమిటీల నియామకాలకు అధిష్టానం నియమించిన జనగామ జిల్లా పరిశీలకుడు అద్దంకి దయాకర్, మహబూబాబాద్ జిల్లా పరిశీలకుడు పొట్ల నాగేశ్వరరావు, హనుమకొండ పరిశీలకుడు కోటంరెడ్డి వినయ్రెడ్డి, వరంగల్ జిల్లా పరిశీలకుడు అమేర్ అలీఖాన్, భూపాలపల్లి జిల్లా పరిశీలకుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ములుగు జిల్లా పరిశీలకుడు కొండేటి మల్లయ్య క్షేత్రస్థాయిలోకి వెళ్లి నూతన కమిటీ నియామకాలపై కసరత్తు చేస్తున్నారు.**

**- మూడు దశల్లో కసరత్తు..**

మొదటి దశలో గత నెల 25 నుంచి 30 వ తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశాలు జరిగాయి. ప్రతి జిల్లాలో డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పార్టీ సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఏఐసీసీ , పీసీసీ ఆఫీస్ బేరర్లు, జిల్లా స్థాయి సీనియర్ నాయకులు హాజరయ్యారు. రెండో దశలో పక్కాగా అసెంబ్లీ, బ్లాక్ లెవల్ సమావేశాలు జరిగాయి. మూడో దశలో మండల స్థాయిలో పార్టీ సమావేశాలు సాగాయి. పార్టీ మండల అధ్యక్షుడి పదవికి ఐదు పేర్లు, గ్రామ అధ్యక్ష పదవికి ఐదు పేర్లు, బ్లాక్ లెవల్ పదవికి ముగ్గురి పేర్ల చొప్పున పరిశీలకులకు ప్రతిపాదనలు తీసుకున్నారు. పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెంపు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పదవులు. జిల్లాకు ఇద్దరు పరిశీలకుల నియామకం పూర్తయ్యాయి. కాంగ్రెస్ పార్టీ గాంధీ సిద్ధాంతాలను తిరిగి పునరుద్ధరించేందుకు అధిష్ఠానం సిద్ధమవుతుందని తెలిసింది. దీనిలో భాగంగానే సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఇటీవల గుజరాత్‌లో ఏఐసీసీ నిర్వహించిన ప్లీనరీలో తీసుకున్న నిర్ణయాలను తెలంగాణలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని, కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చింది. వార్డు సభ్యుల నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు, కౌన్సిలర్ నుంచి మేయర్ పదవుల వరకు దాదాపు లక్షన్నర పదవులు కట్టబెట్టేందుకు కసరత్తు చేస్తున్నది.

# ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలి

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**ఆంజనేయస్వామి యాగంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

అక్షర దర్బార్ ,నర్సంపేట: మానసిక ప్రశాంతత కొరకు ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాల నినర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని సర్వాపురంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మహాయాగం కార్యక్రమం నిర్వహించగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,పాడిపంటలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆంజనేయ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ తో పాటు వేదపండితులు,హనుమాన్ భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి



అక్షర దర్బార్, కేసముద్రం : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు శివారపు శ్రీధర్ అన్నారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు... గత వారం రోజులుగా ఎండ తీవ్రత వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు,కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వారికి రక్షణ చర్యలలో భాగంగా మంచినీటి సదుపాయం, ఓఆర్ఎస్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని కోరారు.





# డేంజర్.. మలుపు

- తరుచూ ప్రమాదాలు
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు
- భయపడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- చర్యలు తీసుకోవాలని వేడుకోలు

అక్షర దర్బార్, చిట్యాల : నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు తీస్తూ ఈ దారి యమపూరికి రహదారిగా మారింది ఈ దారి గుండా ప్రయాణాలు చేయాలన్నా ప్రజలు భయపడుతున్న పరిస్థితి తలెత్తింది అసలే వంకర టింకర రోడ్డు ఆపై చుట్టూ పెరిగిన ముళ్ళ పగలు రోడ్డు మీదకు రావడంతో అటు నుంచి ఏమొస్తుందో తెలియక వాహన చోదకులు తీవ్ర ఆందోళన పడుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొన్నది.. చిట్యాల మండల ఇంద్రం నుండి మొగుల పల్లి మండల కేంద్రానికి వెళ్లే మార్గంలో చిట్యాల శివారులో గల మామిడికుంట చెరువు రహదారి ఇది.. దాదాపు పావు కిలో మీటర్ నిడివి కలిగిన ఈ రహదారి పాము వంకలను పోలి ఉంటుంది.

**రోడ్డుకిరువైపులా ముళ్ల పొదలు**

ఏళ్ల తరబడి రోడ్డుకు ఇరువైపులా ముళ్ల పొదలు ఏపుగా పెరిగి ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. చెట్ల మూలంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో ఇప్పటికే చాలా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఇటీవల సీఆర్ పల్లి కారోబార్ ఈ రహదారిపై ప్రమాదానికి గురై ప్రాణాలు విడిచి పెట్టాడు. ఘనపూర్ నుండి జమ్మికుంటకు వెళ్లే ఒక ప్రయాణికుడు ముందు వస్తున్న వెహికల్ ని తప్పించబోయి తన కారుతో సహా పల్టీలు కొట్టి కట్టపైకి దూసుకుపోయాడు.

**ప్రమాదాలను పట్టించుకోని అధికారులు**

మామిడికుంట రహదారిపై నిత్యం ప్రమాదాల జరుగుతున్నా పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడు. ప్రమాదాలు జరిగినప్పుడే సంబంధిత అధికారులు హడావిడి చేసి ఆ తర్వాత పట్టించుకోకుండా వదిలేస్తుండడం తోటి ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన ముళ్ళ పొదలను తొలగించకుండా నిర్లక్ష్యం వహించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# మాదారంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..



అక్షర దర్బార్, పరకాల : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, అగ్రికల్చరల్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమాన్ని పరకాల పట్టణంలోని మాదారంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యాన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ హరిక పాల్గొని మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించి భూమికి అనుగుణంగా ఎరువుల వాడకం ద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని సూచించారు. డా.జి. స్వాతి మాట్లాడుతూ సాగు నీటి ఆదా పద్ధతులు, పంట. మార్పిడి, సుస్థిర వ్యవసాయం, చెట్లను గురించి సుదీర్ఘంగా పెంపకం గురించి చర్చించారు. మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు విత్తన, పురుగు మందుల రశీదులను భద్రపరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ జి టి రాజేందర్, మాదారం పిఏసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, ఏ ఈ ఓ శైలజ, వ్యవసాయ విద్యార్థులు నందిని, నవ్య శ్రీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులు వానలు..

**బలమైన గాలులు.. ఉరుములు మెరుపులతో వర్షం**

**భూపాలపల్లి, ములుగు జిల్లాలపై ప్రభావం**

**ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన హైదరాబాద్ వాతావరణశాఖ**


అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి : బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు మోస్తరు నుంచి భారీ వానలు కురవనున్నాయి. హైదరాబాద్ వాతావరణశాఖ పలు జిల్లాలకు సోమవారం ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. వానల ప్రభావం ఉమ్మడి వరంగల్ జిల్లాపైనా పడనున్నది. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన జిల్లాల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలు ఉన్నాయి. అలాగే సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకూ ఆరెంజ్ అలెర్ట్ అమలులో ఉంటుంది. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50-60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ హైదరాబాద్ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది.

# మావోయిస్టుల కదలికలపై నిఘా

- వెంకటాపురం- భద్రాచలం మార్గంలో ఫుల్ చెకింగ్
- వాజేడు మండలంలో కొందరు మావోల అరెస్ట్



అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి : ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో భద్రతా దళాలు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నాయి. మావోయిస్టులను ముప్పేట భద్రతా దళాలు ఊపిరి సలపనివ్వకుండా చేయడంతో వారు గుట్టు చప్పుడు కాకుండా గ్రామాల్లోకి వచ్చే అవకాశం ఉందని సమాచారం అందుకున్న పోలీసులు నిఘా పెంచారు. ముఖ్యంగా ములుగు జిల్లాలోకి మావోయిస్టులు వస్తారని వారు అడుగడుగునున జల్లెడ పడుతున్నారు. ఆపరేషన్ కర్రెగుట్టతో మావోయిస్టులకు గడ్డు పరిస్థితులు తలెత్తాయి. సురక్షిత ప్రాంతాల్లోనూ మనుగడ ప్రశ్నార్థకంగా మారడంతో దళాలు భయాందోళనలో పడినట్లుగా నిఘావర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే వాజేడు మండలంలో కొందరు మావోయిస్టులు పోలీసులకు చిక్కినట్లుగా సమాచారం. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారిని విచారించి మరింత సమాచారం లాగినట్లు తెలుస్తున్నది. అలాగే గత శనివారం సాయంత్రం వెంకటాపురంలోనూ మరో ఆరుగురు అనుమానితులను పట్టుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు మావోయిస్టులకు ఆహారం అందకుండా ఉండేందుకు పోలీసులు వెంకటాపురం, వాజేడు మండలాల్లోని రహదారులపై కాపు గాసినట్లు తెలిసింది. భద్రాద్రి జిల్లాలోని చర్ల మీదుగా నిత్యావసరాలు, ఇతర సామగ్రి వెళ్లొచ్చనే అనుమానంతో అటువైపు వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు సమాచారం. ఆపరేషన్ కర్రెగుట్టల కూంబింగ్‌కు బ్రేక్ ఇవ్వడంతో మళ్లీ దళాలు ఆ ప్రాంతాలకు చేరుకునే అవకాశాలు ఉండొచ్చనే కోణంలోనూ పోలీసులు దృష్టి కేంద్రీకరించారు. ఇదేక్రమంలో మావోలకు సహకరించే వేగులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.



# నూతన వధూవరులకు ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, పరకాల : ఊరుగొండ గ్రామ 11వ బూత్ అధ్యక్షులు గండు అన్వేష్-సుమతిల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపి రాష్ట్ర నాయకులు, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, దాస్యం అభినవ్ భాస్కర్. వారితోపాటు బీజేపి దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, బీజేపి జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పవుడాల మధుకర్, 15వ డివిజన్ అధ్యక్షులు ల్యాదెల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట: ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి, మాట్లాడారు. దొడ్డు ధాన్యంకు కూడా రూ.500బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు తరుగు పేర, తాలు పేర కింటకు 8 కేజీల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం భస్తకు 2 కేజీ లు మాత్రమే తరుగు తీయాలని అన్నారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొరబొయిన కుమారస్వామి , హన్మకొండ శ్రీధర్, ముంజాల సాయిలు, పార్టి నాయకులు అక్కాపెల్లి సుధాకర్, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, దాసరి నరేష్, నర్సింహంరాములు తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బ తో రైతు మృతి



అక్షర దర్బార్, తొర్రూరు: వడదెబ్బతో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు మృతి చెందిన ఘటన సోమవారం పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామంలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే... గంట్లకుంట రామోజీ తండాకు చెందిన గుగులోత్ కిషన్ (51) ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పడుతుండగా, ఎండవేడికి తట్టుకోలేక ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందారు. మృతుడికి భార్య, కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. రైతు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# కమీషన్ల కోసమే శ్రీధర్ బాబు ఆరాటం

- అస్తవ్యస్తంగా సరస్వతి పుష్కరాల పనులు
- పనులపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు స్పందించాలి
- వీఐపీలకు మాత్రమే సౌకర్యాలు కల్పిస్తే ఎట్లా..?
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



పుష్కర ఏర్పాట్లు పరిశీలిస్తున్న పుట్ట మధూకర్

అక్షర దర్బార్, కాటారం: పన్నెండ్లకోసారి వచ్చే సరస్వతీ పుష్కరాల పనుల్లో భారీ మొత్తం లో అవకతవకలు జరిగాయని కమీషన్ల కోసమే మినిష్టర్ శ్రీధర్ బాబు ఆరాటపడుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దుయ్యబట్టారు. ఈ నెల 15 నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని గోదావరినదిలో ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన పుష్కర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానుండగా ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇద్దరూ కలిసి సరస్వతీ పుష్కరాలను నిర్వీర్యం చేసిండ్లని ఆయన ఆరోపించారు. గోదావరినది ఒడ్డున సరస్వతీ అమ్మవారి మండపాన్ని చూస్తే పుష్కర పనులు ఎలా చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండగా ఆయన సతీమణి ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గా ఉందని, వీరిద్దరు సరస్వతీ పుష్కరాలను ఘనంగా నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ఉన్నా ఆ విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సరస్వతీ పుష్కరాల్లో జరిగిన పనులపై క్వాలిటీ పరీక్షలు నిర్వహించాలని, సమగ్ర విచారణ జరిపించడంతో పాటు పనులకు సంబంధించిన నిధులు, పనులు, టెండర్ల జారీ ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహాదేవపూర్, కాటారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, జోడు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, మహాదేవపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ ఎండి అలీ ఖాన్, నాయకులు మోహన్ రెడ్డి, శ్రీపతి బాపు, కూరతోట రాకేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

**ఇసుక లారీల ప్రమాదాలకు మంత్రే బాధ్యత వహించాలి**

ఇసుక లారీలతో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు మంథని ఎమ్మెల్యే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన తుల్సేగారి రాజలింగు కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లోనే ఇసుక బంద్ చేయిస్తా అని 24 గంటల రవాణాకు తెరలేపి 17 నెలలుగా ఇసుక రవాణా ఆపడంలో మంత్రి నిర్లక్ష్యం మూలంగానే అనేక మంది బలవుతున్నారని ఆరోపించారు. బాధితులకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సరస్వతి పుష్కరాలకు తొర్రూరు నుంచి ప్రత్యేక బస్సులు

అక్షర దర్బార్,తొర్రూరు : ఈనెల 15 నుండి కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలకు తొర్రూరు డిపో నుండి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూరు మరియు పరిసర ప్రాంత భక్తులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని సరస్వతి పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర స్వామిని దర్శించుకోవాలని కోరారు.

## మొగుళ్లపల్లి పీఎస్ లో ట్రైయినీ ఐపీఎస్ లు

అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ పరిధిలోని రేగొండ టేకుమట్ల మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లను సోమవారం నలుగురు ట్రైనీ ఐపీఎస్ అధికారులు సందర్శించారు ప్రొబే షనరీ పీరియడ్లో భాగంగా ఎస్ హెచ్ ఓ విధుల గూర్చి అవగాహన కోసం చిట్యాల సర్కిల్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్లను వారు సందర్శించి విధివిధానాలను స్థానిక ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా చిట్యాల ఇన్స్పెక్టర్ డి మల్లేష్ మరియు మొగుల్లపల్లి ఎస్సై బి అశోక్ ను వివరణ కోరగా ట్రైనింగ్ లో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లను సందర్శించినట్లు వారు తెలిపారు,

## విద్యార్థుల అభ్యున్నతి కోసమే వేసవి శిక్షణ శిబిరాలు

**ఎంఈఓ కోడెపాక రఘుపతి**

అక్షర దర్బార్, చిట్యాల : విద్యార్థుల అభ్యున్నతి కోసమే వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని చిట్యాల మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి అన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ చిట్యాల పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 6 నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక,వికాసం కొరకు ఆటలు, పాటలు, బొమ్మలు గీయడం, యోగ, కథల పుస్తకాలు చదవడం మొదలగు వినోద కార్యక్రమాలు నేర్చుకోవడానికి ఈ శిక్షణా శిబిరం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి,బొమ్మ రాజమౌళి, బుర్రసదయ్య గోపగాని భాస్కర్,సిఆర్పి రాజు, కనకం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఇనుగుర్తి మండల అధ్యక్షుడిగా సందీప్

**- బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా వెంకటేశ్వర్లు నియామకం**





అక్షర దర్బార్, ఇనుగుర్తి: భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పోలేపల్లి వెంకటేశ్వర్లు, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడిగా దుంపల సందీప్ ను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లందాసు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, సందీప్ లు మాట్లాడుతూ.. వారిపై ఎంతో నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు వల్లపు వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర నాయకులు ఒడ్డిరాజు రాంచందర్ రావు, పార్టీ జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇనుగుర్తి మండలంలో బీజేపీ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడమే గాక కార్యకర్తలను కలుపుకపోయి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటే విధంగా శ్రమిస్తామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ పేద ప్రజల సంక్షేమం కోసం, అన్ని వర్గాల ప్రగతి కోసం అమలు చేస్తున్న పథకాలు, ప్రయోజనాలను ప్రజలలోకి తీసుకెళ్ళి పార్టీ విస్తరించేలా శ్రమిస్తామన్నారు.

## చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



అక్షర దర్బార్, చిట్యాల : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారి వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్సను అందించారని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచించారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తదితర విషయాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు వివరించారు.

## రోగికి సేవలందించడంలో నర్సులే కీలకం

అక్షర దర్బార్, తొర్రూరు: రోగికి అవసరమైన సేవలందించడంలో నర్సులే కీలకమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుగుణాకర్ రాజు మాట్లాడుతూ.. డాక్టర్ల కంటే నర్సులే రోగులతో ఎక్కువ సమయం గడుపుతారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నర్సులు చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి జ్వలిత, మీరాజ్, ప్రియాంక, మానస, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సనత్ కు చల్లా జన్మదిన శుభాకాంక్షలు



అక్షర దర్బార్, పరకాల : పరకాల బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రియ శిష్యుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ జన్మదిన వేడుకల సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి సనత్ కుమార్ కు తిరుమల తిరుపతి దేవస్థాన శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పరకాల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధు సూదన్ రెడ్డి, అలియాబాద్ మాజీ ఉప సర్పంచ్ , బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీగా మాజీ సర్పంచ్



అక్షర దర్బార్, పరకాల : ఐదేళ్ల సర్పంచుగా పని చేసి గ్రామ అభివృద్ధికి లక్షల అప్పులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తే పెండింగ్ బిల్లు రాకపోవడంతో తాజా మాజీ సర్పంచ్ ఉపాధి హామీ కూలిగా మారిన ఘటన నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి సదానందం దంపతులు సోమవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలికి పోవడం జరిగింది. దీనిపై సర్పంచ్ మాట్లాడుతూ తాను గ్రామ అభివృద్ధికి చేసిన అప్పులు తీర్చలేక పోతున్నానని తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు కూలీగా మారానని అన్నారు.



# నగరంలో 4.25 గంటలు

- అందగత్తెల పర్యటన షెడ్యూల్ విడుదల
- 14న వరంగల్ కు విదేశీ సుందరీమణుల రాక
- వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శన
- వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు
- వేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, సీపీ
- ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షో బోట్, వివిధ శాఖల అధికారులకు సూచనలు



అక్షరదర్బార్, హనుమకొండ: హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14న వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14న హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుంచి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరి మణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, సీపీ, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుందరీమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు.

హైదరాబాదు నుంచి 14న సాయంత్రం 4:35 గంటలకు హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హోటల్ హరిత నుంచి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40కి వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సుందరంగా తీర్చిదిద్దండి

- 14న నగరంలో అందగత్తెల పర్యటన
- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- ట్రైసిటీలో శానిటేషన్ తనిఖీలు



అక్షరదర్బార్, వరంగల్: త్రినగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మిస్ వరల్డ్ - 2025 అందగత్తెల పర్యటన నేపథ్యంలో ముందస్తుగా హనుమకొండ, వరంగల్ నగరాల్లో కమిషనర్ సోమవారం క్షేత్ర స్థాయిలో శానిటేషన్, హార్టికల్చర్ విభాగాల తనిఖీలు నిర్వహించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిస్ వరల్డ్-2025 పోటీలో పాల్గొంటున్న అందగత్తెలు ఈ నెల 14న వరంగల్, హనుమకొండ నగరాల్లో పర్యటన జరుగుతోందని, ఇందుకోసం నగరాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం అత్యంత ప్రధానమని, ముఖ్యంగా సెంట్రల్ మీడియన్ లు ప్రధాన కూడళ్లను శుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు నగరమంతటా సుందరీకరణ పనులపై దృష్టి సారించాలని అన్నారు. వరంగల్ ను గ్లోబల్ స్థాయిలో పరిశుభ్రమైన, పచ్చదనంతో పరిడవిల్లేలా సుందరీమణులకు స్వాగతం పలికేలా తీర్చిదిద్దాలని కమిషనర్ తెలిపారు.

## సీపీని కలిసిన ఏసీపీలు

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కాజీపేట, నర్సంపేట సబ్ డివిజన్ల ఏసీపీలుగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాజీపేట ఏసీపీగా ప్రశాంత్ రెడ్డి, నర్సంపేట ఏసీపీగా రవీందర్ రెడ్డి కొద్దిరోజుల క్రితం నియామకమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విధుల్లో చేరిన ప్రశాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి సీపీని కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా నీతి, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలని, పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఏసీపీలకు సూచించారు.

# వదిన స్థానంలో మరదలు!

- రేషన్ దుకాణం డీలర్ మార్పులో నిబంధనలకు నీళ్లు
- కొనసాగుతున్న డీలర్ స్థానంలో మరొకరి నియామకం
- హనుమకొండ జిల్లాలో చర్చనీయమైన అనూహ్య మార్పు
- విస్మయపరిచిన కొందరు రెవెన్యూ అధికారుల తీరు

అక్షరదర్బార్, హనుమకొండ : వివిధ జిల్లాల్లో పలు రేషన్ షాపుల డీలర్లు మృతి చెందారు. వీరి స్థానంలో కొత్త డీలర్ల నియామకం జరగటం లేదు. వివరకు తమకు తమకు అవకాశం కల్పించాలని కోరుతూ చనిపోయిన డీలర్ల వారసులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఏళ్ల నుంచి ఇలాంటి వినతులు పేరుకు పోతున్నాయి. సంబంధిత రెవెన్యూ అధికారులు పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదు. ఖాళీగా ఉన్న డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వటం, భర్తీ చేయటం గాని జరగడం లేదు. ఇతర డీలర్లకు ఇంఛార్జి బాధ్యతలు అప్పగించి రేషన్ దుకాణాలు నిర్వహిస్తుండటం ద్వారా వ్యవస్థను నెట్టుకొస్తున్నారు. అయితే హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలంలో జరిగిన ఓ ఘటన విస్మయ పరుస్తుంది. ఇక్కడ ఒక రేషన్ డీలర్ స్థానంలో అనూహ్యంగా మరో డీలర్ నియామకం జరిగింది. కొనసాగుతున్న డీలర్ స్థానంలో మరొకరిని నియమించి రెవెన్యూ అధికారులు కొందరు ప్రభుత్వ నిబంధనలకు నీళ్లొదిలారు.

**- నిబంధనలకు పాతర**

శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలోని ఓ రేషన్ దుకాణానికి కొద్ది నెలల క్రితం వరకు ఒక మహిళ డీలర్ గా ఉన్నారు. పేరు మార్పిడి కోసం సదరు డీలరు రెవెన్యూ అధికారులను సంప్రదించారు. తన స్థానంలో తన మరదలును నియమించాలని కోరుతూ ఈ నియామకానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె అఫిడవిట్ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో రెవెన్యూ అధికారులు ఆమె స్థానంలో కొద్ది నెలల క్రితం ఆమె మరదలును రేషన్ దుకాణం డీలర్ గా నియమించినట్లు తెలిసింది. వీరిద్దరిది ఒకే కుటుంబమైన పుటికీ ఈ నియామకంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ నిబంధనలకు పాతరేసినట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధన ప్రకారం.. ఒక రేషన్ డీలర్ చనిపోతే వారి స్థానంలో వారసులలో ఎవరినైనా డీలర్ గా నియమించే అవకాశం ఉంది. కానీ సదరు మహిళ డీలర్ గా కొనసాగుతుండగానే ఆమె స్థానంలో కుటుంబంలోని ఇంకో మహిళను డీలర్ గా నియమించటం నిబంధనలకు విరుద్ధమని తెలిసింది. ఒక అవగాహన మేరకే ఈ నియామకం జరిగిందని, ఈ నియామకంలో పెద్దమొత్తంలో డబ్బు చేతులు మారిందనే ఆరోపణ ఉంది.

**- అడగటంతో మార్చాం...**
**సత్యనారాయణ, తహసీల్దార్, శాయంపేట**

జోగంపల్లి గ్రామంలోని ఆ రేషన్ దుకాణం డీలరు గతంలో వారసు రాలుగానే నియామకం అయ్యారు. ఆ సమయంలో తన సోదరుడు మైనర్ కావడం వల్ల డీలర్ గా బాధ్యతలు చేపట్టిన ఆమె తాజాగా తన సోదరుడి భార్యను తన స్థానంలో డీలర్ గా నియమించాలని కోరారు. ఈ మేరకు అఫిడవిట్ కూడా ఇచ్చారు. దీంతో క్షేత్రస్థాయి అధికారుల రిపోర్ట్ ప్రకారం ఉన్నతాధికారులు వదిన స్థానంలో మరదలును డీలర్ గా నియామకం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915